కేవ్లా నాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, పార్టీ నాయకులు

శంకర్‌నాయక్‌కు ఎమ్మెల్సీ సత్యవతి పరామర్శ

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 29: మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ తండ్రి కేవ్లా నాయక్ ఇటీవల అనారోగ్యంతో ఊకల్ శివారు బాలాజీనాయక్ తండాలో మృతి చెందారు. ఆదివారం కేవ్లానాయక్ దశదినకర్మలు నిర్వహించగా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవితతో కలిసి కేవ్లానాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారివెంట పార్టీ నాయకులు పర్కాల శ్రీనివాస రెడ్డి, ముత్యం వెంకన్న, శ్రీనివాస్, ఇస్లావత్ కవితా రాంజీనాయక్, జిల్లా, మండల నాయకులు ఉన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి : ఎమ్మెల్సీ

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 29: మానుకోట పట్టణంలోని గౌతమి జూనియర్ కళాశాలలో ఆదివారం స్వాగత వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్, సీనియర్ విద్యార్థులు స్నేహ బంధంతో మెలగాలని, విద్యార్థులు పట్టుదలతో ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ తక్కళ్లపల్లి సంధ్యారాణి, ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్, అధ్యాపకులు భాస్కర్, రవి, సంపత్ పాల్గొన్నారు.

గిరిజన రైతులకు అండగా ఉంటాం

మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్

కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 29: మున్సిపాలిటీ పరిధిలోని బాబునాయక్ తండా గిరిజన రైతులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. ఆదివారం తండాలో పోలీసుల ఆధ్వర్యంలో ఇండ్లను కూలగొట్టి, చదును చేసిన గిరిజన భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఎవరూ క్షణికావేశానికి గురి కావద్దని, న్యాయ పరంగా అధికారులతో మాట్లాడాలని రైతులకు సూచించారు. అనంతరం కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్‌తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి భూముల వివరాలు అడిగి తెలుకున్నారు. గిరిజన రైతులకు తగిన న్యాయం జరిగేలా అధికారులు చూడాలన్నారు. కాంగ్రెస్ నాయకులు, గిరిజన రైతులు పాల్గొన్నారు.

యూటీఎఫ్‌తోనే సమస్యల పరిష్కారం

కార్యక్రమంలో మాట్లాడుతున్న మురళీకృష్ణ

డోర్నకల్, సెప్టెంబర్ 29: యూటీఎఫ్‌తోనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారమవుతాయని ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు. ఆదివారం మండల 11వ మహాసభ పీఎస్ ముల్కలపల్లిలో మండల అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన నిర్వహించారు. యూటీఎఫ్ కార్యకర్త, నాయకుడిగా సేవలు చేసిన తుమ్మ వెంకటప్పయ్య కురవి మండలం బలపాలకు ఉద్యోగోన్నతిపై వెళ్తున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులకు గుదిబండగా మారి విద్యార్థుల విద్యకు అటంకంగా మారిన జీవో 25ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ కార్యదర్శి బండి నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్, కార్యదర్శి నామా వెంకటేశ్వర్లు, అడిట్ కమిటీ కన్వీనర్ వివేక్, టీఎస్ యుటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్, శివప్రసాద్ పాల్గొన్నారు.

ఆగని ఇసుక దందా..

- రూ. 5వేలు ఇచ్చుకో.. ఎంతయినా తవ్వుకో, తోలుకో..!
- అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం

కౌసల్యదేవిపల్లిలోని క్రీడా ప్రాంగణంలో నిల్వ చేసిన ఇసుక

నర్సింహులపేట, సెప్టెంబర్ 29: భారీ వర్షాలకు చెక్ డ్యాంలు తెగిపోవడంతో పాటు వాగును నమ్ముకుని సాగు చేసిన వరి పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కానీ అక్రమార్కులు మాత్రం అందినకాడికి దోచుకుంటున్నారు. మండలంలోని కౌసల్యదేవిపల్లి శివారు ఆకేరువాగులో రాత్రి అయిందంటే అక్రమార్కులు ఇసుక రవాణాను ఎదేచ్ఛగా కొనసాగిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రతి రోజుకు ఒక ట్రాక్టర్‌కు రూ.5వేలు ఇస్తే ఎన్ని ట్రాక్టర్ల ఇసుకనైనా తోడుకునేందుకు మండల స్థాయి అధికారి దొంగచాటు ఒప్పందం చేసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏకంగా క్రీడా ప్రాంగణంలో డంప్ చేసి ఇసుక తరలిస్తున్నారంటే అధికారుల తీరుపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో ఇసుక రవాణాపై పోలీసులకు సమాచారం ఇచ్చినా, సంబంధం లేదని మైనింగ్, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవవ్వాలని చెబుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో ఇసుక దందాపై దుమ్మెత్తి పోసినా ప్రస్తుతం అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఇప్పుడు నోరు విప్పకపోవడంపై ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇసుక ట్రాక్టర్ల యజమానులు ఓ అధికారికి వివిధ యాప్‌ల ద్వారా లావాదేవీలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తూ ప్రభుత్వ స్థలంలో డంప్ చేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకుంటారా? వదిలేస్తారా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు, మండల ప్రజలు కోరుతున్నారు.

10 ట్రాక్టర్ల ఇసుక డంప్ సీజ్

ఇసుక డంప్‌ను సీజ్ చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

మండలంలోని కౌసల్యదేవిపల్లి శివారు ఆకేరువాగు నుంచి రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ గ్రామంలోని ప్రభుత్వ క్రీడా ప్రాంగణంలో నిల్వ చేయడంతో ఆదివారం తహసీల్దార్ నాగరాజు ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది దాడి చేశారు. సుమారు 10 ట్రాక్టర్ల రెండు ఇసుక డంప్‌లను సీజ్ చేశారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు. ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న అక్రమార్కులపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోకుండా నామమాత్రంగా సీజ్ చేసిన ఇసుకను మాత్రమే వేలం వేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రైతుల భూములు లాక్కోవాలని చూడడం అన్యాయం

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరామ్ నాయక్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 29: మున్సిపాలిటీ పరిధిలోని బాబునాయక్ తండా గిరిజన రైతుల భూములను పోలీసులు లాక్కోవాలని చూడడం అన్యాయమని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరామ్ నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానికంగా ఉన్న ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్ వెంటనే స్పందించి గిరిజన రైతులకు అండగా నిలబడి ధైర్యం కల్పించాలన్నారు. లేకపోతే ఆయా జిల్లాల్లో గిరిజన ప్రజల దృష్టిలో చరిత్రహీనులుగా మిగిలిపోతారని పేర్కొన్నారు. గత అనేక సంవత్సరాలుగా 551 సర్వే నంబర్‌లో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములను హోంగార్డులకు కేటాయించారని, రైతుల నుంచి అక్రమంగా భూములను లాక్కోవడం సరి కాదన్నారు. వాటి మీదనే జీవనాధారం కలిగి ఉన్న గిరిజన రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా భూములను తీసుకున్నారని, వెంటనే గిరిజన రైతులకు న్యాయం జరిగే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించాలన్నారు. సమావేశంలో వెంకన్న, ధర్మ నాయక్, హేమనాయక్ పాల్గొన్నారు.

ఉద్యమకారుల హక్కుల సాధనకు కృషి

అడ్‌హక్ కమిటీ అధ్యక్షుడు నాగన్న

నాగన్న రంగయ్య మధు

ఇనుగుర్తి, సెప్టెంబర్ 29: తెలంగాణ రాష్ట్ర సాధనకోసం పోరాడిన ఉద్యమకారుల హక్కుల సాధనకు కృషి చేస్తానని నూతనంగా మండల తెలంగాణ ఉద్యమకారుల అడ్‌హక్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన గండు నాగన్న అన్నారు. ఆదివారం ఇనుగుర్తిలోని వద్దిరాజు నారాయణ మెమోరియల్ గార్డెన్‌లో సమావేశమై నూతన అడ్‌హక్ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ ప్రధాన కార్యదర్శిగా కందాల రంగయ్య, కోశాధికారిగా కూటికంటి మధు, ఉపాధ్యక్షులుగా మామిడి శోభన్, లింగాల నర్సయ్య, గుండ్రపెల్లి శ్రీనివాస్, గుజ్జునూరి వెంకన్న, సంయుక్త కార్యదర్శులుగా ప్రభాకర్, లింగాల శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా డీకొండ వెంకన్న, సట్ల బిక్షం, పప్పుల వెంకన్న, నవనందుల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా చాగంటి జంపయ్య, పప్పుల శ్రీశైలం, ఉపేందర్, మల్లయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం, నెలకు రూ.25వేలతో పాటు ప్రభుత్వ గుర్తింపుకార్డులు ఇవ్వాలని కోరారు. అమరవీరుల కుటుంబాలకు రూ.10లక్షలు, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

'ఓపెన్'లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

కురవి, సెప్టెంబర్ 29: తెలంగాణ ఓపెన్ స్కూల్ 2024-25 విద్యా సంవత్సరం పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం అడ్మిషన్లు కొనసాగుతున్నాయని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సిద్ధార్థ హైస్కూల్ ప్రిన్సిపాల్ అల్వాల కార్తీక్ అన్నారు. అక్టోబర్ 3న ప్రవేశానికి చివరి తేదీ అన్నారు. అర్హులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు సెల్‌నంబర్ 98852 14380, సిద్ధార్థ హైస్కూల్‌లో సంప్రదించాలన్నారు.

బీహెచ్‌పీఎఫ్ జిల్లా ఇన్‌చార్జిగా కుమారస్వామి

కుమారస్వామి

తొర్రూరు, సెప్టెంబర్ 29: బాలల హక్కుల పరిరక్షణ ఫోరం(బీహెచ్‌పీఎఫ్) జిల్లా ఇన్‌చార్జిగా పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త డొనికెన కుమారస్వామిని నియమించినట్లు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతికిరణ్ ఆదివారం తెలిపారు. బడి బయట బాలలను పాఠశాలల్లో చేర్పించడం, వారి హక్కులను కాపాడేందుకు ఫోరం పనిచేస్తుందన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాలను నిరోధించడం, బాలలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని కుమారస్వామి తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా మహవీర్ భగవాన్ శోభయాత్ర

గార్ల, సెప్టెంబర్ 29: దస్ లక్షణ్ పర్వదిన్ ముగింపురోజు సందర్భంగా మండల కేంద్రంలో జైనులు ఆదివారం మహవీర్ భగవాన్ శోభయాత్రను వైభవంగా నిర్వహించారు. పది రోజుల పాటు జైనులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి చివరిరోజు భగవాన్ మహవీర్ విగ్రహాన్ని వాహనంపై ప్రతిష్ఠించి పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో జైనులు మహవీర్‌జైన్, మహేందర్‌జైన్, విశాల్‌జైన్, విజయ్‌జైన్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఆకాశ్‌జైన్, గోపాల్‌జైన్, దిలీప్‌జైన్, సంజీల్ జైన్, ప్రవీన్‌జైన్, రమేశ్‌జైన్ పాల్గొన్నారు.

శోభాయాత్ర నిర్వహిస్తున్న జైనులు

చోరీ వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలి

ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

చిన్నగూడూరు, సెప్టెంబర్ 29: గ్రామాల్లో నిఘా వ్యవస్థను పటిష్టం చేసి, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ అన్నారు. చిన్నగూడూరుకు చెందిన సుదగాని వెంకటయ్యను దొంగలు బెదిరించి రూ.35వేల చోరీ చేయగా, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదివారం బాధితుడిని కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఎంతటి వారైనా దోషులకు కఠిన శిక్షలు అమలు చేయాలని పోలీసులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్సై ఝాన్సీ, నాయకులు నగేశ్, రమేశ్, అనిల్, శ్రీను, జీవన్, ఉప్పలయ్య, వెంకన్న ఉన్నారు. అదేవిధంగా పెరుమాండ్ల సంకీస గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసం శేఖర్ తండ్రి నారాయణ (80) ఇటీవల మృతి చెందగా, ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ పరామర్శించారు.

నేడు 'డయల్ యువర్ డీఎం'..

తొర్రూరు, సెప్టెంబర్ 29: డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నేడు నిర్వహించనున్నట్లు తొర్రూరు ఆర్టీసీ డిపో మేనేజర్ వీ పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. తొర్రూరు డిపో పరిధిలోని ఆయా రూట్లలో బస్సులు, బస్టాండ్‌లోని మౌలిక సదుపాయాల గురించి ప్రయాణికులు సెల్ నంబర్ 99592 26053లో విలువైన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ప్రయాణికులు పాల్గొని విలువైన సలహాలు సూచనలు ఇచ్చి డిపో అభివృద్ధికి సహకరించాలని కోరారు.

తొర్రూరులో బొడ్డెమ్మ వేడుకలు

తొర్రూరు, సెప్టెంబర్ 29: మండల కేంద్రంలోని 11,12వ వార్డు పద్మశాలి బజారులో, బీరప్పనగర్, చెరువుకట్ట బజార్, టీచర్స్ కాలనీలో ఆదివారం బొడ్డెమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు పుట్టమట్టి తెచ్చి బొడ్డెమ్మను తయారు చేసి కోలాటాలు ఆడుతూ నృత్యాలు చేస్తూ తొమ్మిది రోజులు బొడ్డెమ్మ వేడుకలు జరుపుతారు. అత్యంత వైభవంగా జరిగే ఈ బొడ్డెమ్మ పండుగ ద్వారా పిల్లల్లో కలివిడితనం స్నేహపూరిత వాతావరణం అలవడుతుందన్నారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

ఫత్తేపురంలో చోరీ.. రూ. లక్ష అపహరణ

తొర్రూరు, సెప్టెంబర్ 29: మండలంలోని ఫత్తేపురం గ్రామానికి చెందిన నలమాస అశోక్‌గౌడ్ ఇంట్లో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు రూ.లక్ష చోరీ చేశారు. బాధితుడి కథనం ప్రకారం.. తనకు రావాల్సిన రూ.లక్ష రాగా, ఇంట్లోని బీరువాలో పెట్టానన్నాడు. ఉదయం బంధువులు మృతి చెందగా, అంతక్రియలకు వెళ్లి సాయంత్రం వచ్చి చూసేసరికి ఇంటి తాళం వేసినట్టు ఉండగా, బీరువా తెరిచి ఉందని, అనుమానం వచ్చి బీరువాను పరిశీలించగా అందులోని డబ్బులు కనిపించలేదన్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై రాంజీనాయక్ పవరాలు తెలుసుకున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడిగా సంతోష్

సంతోష్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 29: రాష్ట్రీయ హిందూ పరిషత్ మానుకోట జిల్లా అధ్యక్షుడిగా శ్రీపాద సంతోష్ నియమితులయ్యారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు మండల భూపాల్ నియామక పత్రం అందజేశారు. నూతన ధర్మ కార్యాచరణలో చేస్తున్న సేవలను గుర్తించి తనను నియమించారని సంతోష్ తెలిపారు. పట్టణవాసులు హర్షం వ్యక్తం చేశారు.

మృతుడి కుటుంబానికి డీఎంహెచ్‌వో మురళీధర్ పరామర్శ

దంతాలపల్లి, సెప్టెంబర్ 29: మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన భైరి సుధాకర్ మరిపెడ మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఎల్‌డీసీగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఇటీవల అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం సుధాకర్ మృతదేహంపై జిల్లా వైద్యాధికారి మురళీధర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. డీఎంహెచ్‌వో వెంట మంగమ్మ, సత్యనారాణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

సుధాకర్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న డీఎంహెచ్‌వో మురళీధర్

దేవీ నవరాత్రుల కరపత్రాల ఆవిష్కరణ

కేసముద్రం, సెప్టెంబర్ 29: మండలంలోని మహిమూద్‌పట్నం శివారు తొర్యాతండాలోని దుర్గామాత ఆలయం వద్ద నిర్వహించనున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను ఆదివారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎస్ఈ, ఆలయ కమిటీ చైర్మన్ చైతన్యకుమార్ ఆవిష్కరించి మాట్లాడారు. 9 రోజులపాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజలు చేస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో భద్రునాయక్, భూక్యా నెహ్రూనాయక్, రామచంద్రునాయక్, జాటోత్ వెంకన్న, జాటోత్ వెంకన్న, యాకూబ్, దేవ ఉన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న చైతన్యకుమార్

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నెల్లికుదురు, సెప్టెంబర్ 29: మండలంలోని శ్రీరామగిరికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు గంధసిరి యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బొమ్మరాతి సాయిలు, పెరుమాండ్ల యాదగిరి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ఉపాధ్యాయులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-318996

సర్టిఫికెట్స్ పోయినవి
కట్కూరి శివరాం, S/o రామ్మూర్తి, వయస్సు: 37, వృత్తి: ప్రైవేట్ జాబ్ , R/o H.No: 1-9-458, జులైవాడ, HNK, T.S. సుబేదారికి బైక్ పై వెళుతుండగా మార్గమధ్యలో నా SSC-R.No. 068826, ఇంటర్మీడియట్ Reg. No. 4464151 ఒరిజినల్ Memo సర్టిఫికెట్స్ పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల వారికి తగిన పారితోషికం ఇవ్వబడును. సంప్ర:
Call: 9959459955

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME
I ADDAGATLA GNYANESHWARI W/o ADDAGATLA GNANESWAR R/o H.No. 17-2-355/1, Kareemabad, Warangal-506002., T.G. Has changed my name to ADDAGATLA GNANESWARI W/o ADDAGATLA GNANESWAR H.No. 17-2-355/1, Kareemabad, Warangal-506002., T.G.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ముంపు బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

మరిపెడ, సెప్టెంబర్ 29: ముంపు బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే ధర్మారావు అన్నారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఆదివారం పార్టీ ఆన్‌లైన్ సభ్యత్వ నమోదును ఆయన పరిశీలించి మాట్లాడారు. ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో ప్రకృతి విపత్తుతో తీవ్ర నష్టం జరిగిందని, ముంపు బాధితులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నర్సింహులపేటలో పని చేయాని సీసీ కెమెరాలు

పనిచేయని నిఘా నేత్రాలు

వినియోగంలోకి తేవాలంటున్న మండల ప్రజలు

నర్సింహులపేట, సెప్టెంబర్ 29: నేరాల నియంత్రణకు పోలీసు యంత్రాగం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సీసీ కేమెరాలు పని చేయక నిరుపయోగంగా మారాయి. నర్సింహులపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నర్సింహులపేట, పెద్దనాగారం స్టేజీ, ఫకీర తండా, జయపురం, కొమ్ములవంచ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా, పని చేయడం లేదు. ఫిబ్రవరిలో మండల కేంద్రంలో ఓ ఇంట్లో దొంగలు పడి 8 తులాల బంగారం అపహరించారు. రాత్రి వేళల్లో ఇసుక, బెల్లం, పీడీఎస్ బియ్యం రవాణా జోరుగా సాగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సీసీ కెమెరాలు పని చేస్తే అక్రమ వ్యాపారం ఆరికట్టవచ్చని, మండల కేంద్రంతో పాటు, గ్రామాల్లో చోరీలు జరగక ముందే నిఘా నేత్రాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడవచ్చు

ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ నెహ్రూనాయక్

మహబూబాబాద్ రూరల్: మాట్లాడుతున్న ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ నెహ్రూనాయక్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 29: కార్డియాక్ అరెస్ట్ అయిన వెంటనే సీపీఆర్ చేసి ప్రాణాలను కాపాడవచ్చని ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ నెహ్రూనాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ధరణి సూపర్ స్పెషాలిటీ దవాఖాన, లయన్స్ క్లబ ఆధ్వర్యంలో ఆర్టీసీ బసాడ్ నుంచి వివేకానంద సెంటర్ వరకు ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హృదయ సంబంధిత వ్యాధులు వచ్చినప్పుడు ఎలా ట్రీట్ మెంట్ చేయాలో స్థానికులకు అవగాహన కల్పించారు. హృదయ సంబంధిత వ్యాధులు రాకుండా ఆరు రకాల విషయాలను డైట్‌ఫుడ్, వ్యాయామం చేయాలని సూచించారు. కార్యక్రమంలో యాళ్ల మురళీధర్‌రెడ్డి, ధరణి సూపర్ స్పెషాలిటీ దవాఖాన డైరెక్టర్ దేవిరెడ్డి, డాక్టర్ అశోక్‌కుమార్, భగీరథ్ పాల్గొన్నారు.

వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలని వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఉపేంద్రం అన్నారు. ఆదివారం ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఉషోదయ, మిత్ర వాకర్స్, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో టూకే మారథాన్ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సమావేశంలో ఆరోగ్య సూచనల నినాదాలతో ప్రజలను చైతన్యం చేశారు. స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రముఖులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ తీసుకురాలేదని.. విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయురాలు

తొర్రూరులో ఆలస్యంగా వెలుగులోకి..

విచారించిన చైల్డ్‌లైన్ ప్రతినిధులు

విద్యార్థి సూర్యమణిని నుంచి వివరాలు తెలుసుకుంటున్న చైల్డ్‌లైన్ ప్రతినిధులు

తొర్రూరు, సెప్టెంబర్ 29 : నోట్ బుక్స్ తీసుకురాలేదని ఓ ఉపాధ్యాయురాలు విద్యార్థిని చితకబాదిన ఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సూర్య